క్లుప్తంగా

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

హాలియా : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుజాత ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అనుముల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 8న సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారాని కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా అక్బర్



అక్బర్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేటకు చెందిన షేక్ అక్బర్ ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఈ మేరకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఐఎన్‌టీసీ జిల్లా అధ్యక్షుడు సోమన్నల అక్బర్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

దాతలు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

మిర్యాలగూడ : పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయ పనఃర్నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు కోల సైదులు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయ పునఃర్నిర్మాణానికి పట్టణ, పరిసర ప్రాంత వ్యాపారస్తులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు తమ వంతుగా సహాయ, సహకారాలు అందించాలన్నారు. దాతలు అందించే సహకారంతో ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మెరుగు రోశయ్య, బంటు సైదులు, కోల రామస్వామి, బంటు శ్రీనివాస్, దుర్గయ్య, లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్, గిరి, ప్రతాప్, పృధ్వీ, వెంకన్న, సంజయ్, భిక్షం శ్రీను, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ రామయ్యకు సన్మానం



ఏఎస్ఐ రామయ్యను సన్మానిస్తున్న చిలుముల శ్రీనివాస్

త్రిపురారం : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ రామయ్య వేములపల్లి మండల పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. శనివారం త్రిపురారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీనివాస్ ఏఎస్ఐ రామయ్యకు వీడ్కోలు పలుకుతూ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

20వ తేదీ వరకు ఆవిర్భావ వేడుకలు



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవాలను ఈనెల 20వ తేదీ వరకు గ్రామ గ్రామాన నిర్వహించాలని దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు మొండి కత్తి లింగయ్యలు కోరారు. ఆదివారం హైదరాబాద్ ట్యాంకుబండ్ వద్ద నల్లగొండ, మిర్యాలగూడ జిల్లా నాయకులతో కలిసి ఆవిర్బావ దినోత్సవ వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు, డివిజన్ కేంద్రంలో ఆర్డీఓలకు ఎస్సీ వర్గీకరణపై వినతిపత్రాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాజు, గండయ్య, బాల మల్లేష్, కోమరయ్య, రమేష్, సుదర్శన్,. ఆంజనేయులు, నగేష్, రేఖ, గణిత తదితరులు పాల్గొన్నారు.

నిఘా నేత్రం.. నిర్వహణ నామమాత్రం

- పనిచేయని సీసీ కెమెరాలు
- కమ్యూనిటీ కింద 50 ఏర్పాటు
- కేసుల ఛేదనలో అవాంతరాలు
- మరమ్మతులు చేయాలని కోరుతున్న ప్రజలు



నందిపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు



మెయిన్ రోడ్డు లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా నేలచూపు చూస్తున్న దృశ్యం

మిర్యాలగూడ అర్బన్ : సీసీ కెమెరాల ఏర్పాటుకు అందరూ సహకరించాలి.. వ్యాపార సముదాయాల నిర్వాహకులు తమ దుకాణంతో పాటు బయట ప్రాంతాలు కనిపించేలా.. ప్రతి కాలనీల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీంతో నేరాల నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతాయని పోలీసులు అప్పట్లో సూచించారు. దీంతో చాలా మంది ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకున్నారు. కానీ పర్యవేక్షణ లేకపోవడంతో పట్టణంలో పనిచేయకుండా చాలా వరకు సీసీ కెమెరాలు అలంకార ప్రాయంగా మారాయి. దీంతో పట్టణంలో ఏదైనా సంఘటనలు జరిగితే వాటిని చేధించడం కష్టమనే భావన నెలకొంది. పట్టణంలోని అద్దంకి–నార్కెట్‌పల్లి బైపాస్, పలు ప్రధాన కూడళ్లు అయిన నల్లగొండ రోడ్డు, రాజీవ్‌చౌక్, సాగర్‌రోడ్డు, హౌసింగ్‌బోర్డు వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో కొన్ని మాత్రమే పని చేస్తున్నట్లు తెలసింది. కొన్ని కెమెరాలు పక్కకు, కిందకు పడిపోయి ఉన్నా వాటిని సరి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పట్టణ వాసులు పేర్కొంటున్నారు.

ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు..!

గతేడాది పట్టనంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న పోలీసులు కారులో వచ్చిన వ్యక్తిని బ్రీత్ ఎనలైజర్ ద్వారా టెస్ట్ చేస్తుండగా ఆ సమయంలో కారులో కూర్చున మందుబాబు బ్రీత్ ఎనలైజర్‌తో ఉడాయించే క్రమంలో కానిస్టేబుల్‌ను కూడా సుమారు రెండు వందల మీటర్ల వరకు ఈడ్చుకెళ్లిన క్రమంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది. ఆ కేసులోనూ సీసీ కెమెరాలు లేకపోవడంతోనే ఆ మందుబాబు ఆచూకీ లభ్యం కాలేదని సమాచారం. ఇప్పటి వరకు ఆ బ్రీత్ ఎనలైజర్ స్వాధీనం చేసుకున్నారో..? లేదో..? తెలియాలి.

- మిర్యాలగూడ పట్టణానికి చెందిన యాదగిరి అనే వృద్ధుడు రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో మందులు కొనుగోలు చేసి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో వేగంగా వచ్చిన ఓ బుల్లెట్ బండి అతడిని ఢీకొట్టింది. దీంతో అక్కడ ఉన్నవారు ఆ వృద్ధుడిని పైకి లేపే లోపే ఆ వాహనదారుడు అక్కడ నుంచి జారుకున్నాడు. కొంతమంది వెంటపడ్డ దొరకలేదు. వెంటనే వృద్ధుడిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించారు. అనంతరం వృద్ధుడు తనను ఢీకొట్టిన వాహనదారుడిని పట్టుకోవాలని వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు పని చేయకపోవడంతోనే కేసును చేధించలేకపోయినట్లు తెలిసింది.
- నెల రోజుల క్రితం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఓ వాహనాదారుడిని ఆపేందుకు ప్రయత్నించగా కానిస్టేబుల్‌ను వేగంగా వచ్చి ఢీ కొట్టి అక్కడి నుంచి పారిపోయాడు. కిందపడిన కానిస్టేబుల్ పరుగెత్తినా ఆతడి ఆచూకీ లభించకపోవడం. ఆ ప్రాంతంలోనూ సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో చేసేది లేక మిన్నకుండి పోయారని సమాచారం.

50కి పైగా సీసీ కెమెరాలు..

పట్టణంలో కమ్యూనిటీ కింద మొత్తం 50కి పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా అవి పట్టణంలోని టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ రూంలో పర్యవేక్షణ చేస్తున్నారు. వాటికి తోడు పలు దుఖాణాదారులు తమ షాపుల వద్ద 'మేముసైతం' అనే ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసుకున్న కెమెరాలు సుమారు ఐదు వందలకు పైగా ఉంటాయని అంచనా.. కానీ ఆ కెమెరాల్లోని అన్నింటిలో సగానికి పైగా పని చేయడం లేదని జరిగిన సంఘటనలు చూస్తే అర్థమవుతుంది. అంతే గాకుండా ఏదైనా పెద్ద సంఘటణలు జరిగితే వాటిని చేధిండంల కష్టంగా మారే పరిస్థితి నెలకొంది. సంఘటనలు జరిగినప్పుడే కాకుండా తరుచూ సీసీ కెమెరాలను మానిటరింగ్ చేస్తూ పని చేయని కెమెరాలను వెంటనే బాగు చేయించి రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

> **బాగుచేస్తున్నాం**
>
> పట్టణంలో ఏర్పాటు చేసిన అన్ని సీసీ కెమెరాలు పని చేస్తున్నాయి. ఎక్కడో ఒక చోట పనిచేయని కెమెరాలను గుర్తించి సరి చేస్తున్నాం. ఇటీవల ఎస్పీ ఆదేశాలతో అన్ని కెమెరాలను మానిటరింగ్ చేసి బాగు చేస్తున్నాం. ప్రజలు కూడా స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలి.
>
> – నాగార్జున, టూ టౌన్ సీఐ, మిర్యాలగూడ

నూతన చట్టాలపై అవగాహన కల్పించాలి



న్యాయవాదుల సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ ఫ్యాకల్టీ ఎల్‌హెచ్ రావు

మిర్యాలగూడ టౌన్ : నూతన చట్టాలపై అందరికీ అవగాహన కల్పించాలని తెలంగాణ స్టేట్ పోలీస్ ఆకాడమి సీనియర్ ఫ్యాకల్టీ ఎల్‌హెచ్ రావు, తెలంగాణ హైకోర్టు న్యాయవాది పాడిచేటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని నాగార్జున డిగ్రీ, పీజీ కళాశాలలో అడ్వకేట్ ఫర్ జస్టిస్ ది లీగల్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లీగల్ సొసైటీ అధ్యక్షుడు అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షురాలు స్వరాజ్యం, కార్యదర్శి మధుకర్, శ్రీనివాస్, పృధ్వీరాజ్, గణేష్, జ్యోతి, ఏపీపీఓ కృష్ణప్రసాద్, లింగంపల్లి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు తడకమళ్ల రామ రంగారావు, నల్లపు కృష్ణయ్య, గౌరు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌రెడ్డి, బీఎస్ఎన్ రాజు, ప్రభాకర్, స్వర్ణలత, పెయ్యాల ప్రసాద్, శంకర్‌రెడ్డిలతో పాటు జూనియర్, సీనియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

వీఆర్ఓ సమస్యలను పరిష్కరించాలని వినతి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఓలు

మిర్యాలగూడ : వీఆర్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వీఆర్ఓ సంఘం డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ నజీర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి వీఆర్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించే తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసరి వీరయ్య, దార వెంకటయ్య, తక్కెళ్ల రవి, పెదమాం శ్రీను పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్క నాటుతున్న పెదమాం భరత్

వేములపల్లి : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ అన్నారు. ఆదివారం బీజేపీ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో తల్లి పేరుతో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకన్న, మహేష్, నవీన్, మహేష్, అశోక్, సతీష్, అక్షయ్ పాల్గొన్నారు.

చిన్యానాయక్ సేవలు చిరస్మరణీయం



చిన్యానాయక్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దుర్గంపూడి నారాయణరెడ్డి

మిర్యాలగూడ : బీఆర్ఎస్ నాయకుడు చిన్యానాయక్ సేవలు మరువలేనివని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం దామరచర్ల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిన్యానాయక్ 3వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో చిన్యానాయక్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో ప్రకాశ్‌నాయక్, సంపత్, వీరానాయక్, రాంసింగ్, సచిన్‌నాయక్, సైదానాయక్, దత్రునాయక్, లచ్చునాయక్, అమ్మనాయక్, బిచ్చనాయక్, మహేందర్‌నాయక్, సతీష్‌నాయక్, శ్రవణ్‌నాయక్ పాల్గొన్నారు.

హిందూ సమాజ ఐక్యతకు పాటుపడాలి

నల్లగొండ టూటౌన్: హిందూ సమాజ ఐక్యతకు పాటుపడాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు నిమ్మల నిర్మల్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ రత్న ఫంక్షన్ హాల్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజ మహోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు. హిందూ సమాజాన్ని విచ్ఛినం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వాటిని అడ్డుకునేందుకు హిందువులంతా ఏకతాటిపైకి రావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, తిరుపతి, వెంకటయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, బండారు ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మిర్యాలగూడ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు పొందిన అంజిని సన్మానిస్తున్న తోటి స్నేహితులు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వాడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010–11 సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం 12ఏళ్ల తరువాత కలుసుకోని ఆహ్లాదంగా గడిపారు. పాఠశాలలో తమ గత స్మృతులను నెమరువేసుకోని ఒకరినొకరు తమ కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ నేడు మీరంతా సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురులక్ష్మీ, శాంతకుమారి, అంజయ్య, విద్యార్థులు ఈశ్వర్, సతీష్, వీరబాబు, శివ, ప్రశాంత్, రాజశేఖర్, నరేష్, సతీష్, అశ్విని, వీరకుమారి, అనూష, సౌజన్య పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–21 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ ఉత్తమ అవార్డు పొందిన పూర్వ విద్యార్థులలో ఒకరైన ఎం.అంజిని శాలువా కప్పి తోటి స్నేహితులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేష్, శ్రీశైలం, జ్ఞానేందర్, అన్వర్, కేశవులు, కృష్ణ, ప్రేమయ్య, రామస్వామి, సైదులు పాల్గొన్నారు.

నీట్ కౌన్సెలింగ్‌పై సెమినార్

రామగిరి(నల్లగొండ): నీట్– 2024 మెడికల్ కౌన్సెలింగ్‌పై ఆదివారం నల్లగొండ పట్టణంలో సెమినార్ నిర్వహించారు. నిపుణుడు అబ్దుల్ రబ్ ఆరీఫ్ నీట్‌పై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఏ ఖాన్, టీఎస్ మీసా ప్రెసిడెంట్ ఎమ్.ఏ. అజీజ్, జనరల్ సెక్రటరీ ఎమ్ఏ.అలీమ్, షరీఫ్, డాక్టర్ జాకిర్ హుస్సేన్, ఆదిరెడ్డి, షరీఫ్, ఎమ్ఏ.జలీల్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యం



మాట్లాడుతున్న తలారి రాంబాబు

నల్లగొండ టౌన్ : తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టడమే ధర్మసమాజ్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు తలారి రాంబాబు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అభ్యర్థులను బరిలో ఉంచనున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదును పూర్తి చేసి మండల, గ్రామ కమిటీలను వేయనున్నామని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు వెంకన్న, శంకర్, జగన్, గిరి, మహేశ్వరచారి, రవి పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



పెద్దదేవులపల్లిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న ఆ సంఘం నాయకులు



గుర్రంపోడులో..



డిండి : ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 30ఏళ్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎన్నో విజయాలు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగి క్రాంతి కుమార్, ఇరిగి వెంకన్న, కుమ్మరి కోటేష్, షేక్ ఖలీల్, పుట్టల సైదులు, కందుకూరి తరుణ్, బొల్లంపల్లి శ్రీకాంత్, కందుకూరి వెంకటేశ్వర్లు, మందుల సంతోష్ పాల్గొన్నారు.

డిండి : ఎమ్మార్పీఎస్(మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద మండలాధ్యక్షుడు జంతుక రేణయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు సమానంగా పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ పోరాటం చేసిందని ఆయన అన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శైలేష్, విజయ్‌కుమార్, నాగరాజు, కుమార, లింగమయ్య, హరీశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేని యాదయ్య మాట్లాడుతూ 1994లో 20 మంది యువకులతో మందకృష్ణ మాదిగ స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ మేడి సైదులు, సీనియర్ నాయకులు ఈదయ్య, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, కొమ్ము నర్సింహ్మ, మారపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నీలగిరిలో ఘనంగా జగన్నాథ రథయాత్ర



రథాన్ని లాగుతున్న భక్తులు

రామగిరి(నల్లగొండ): భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలో జగన్నాథ రథయాత్రను ఘనంగా నిర్వహించారు. రవీంద్రనగర్‌లోని మాధవ నిలయంలో ఉదయం మంగళ హారతి, పూజలు, కీర్తనలు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పరమ హంస ప్రభువు రథయాత్రను ప్రారంభించారు. మేల తాళాలతో భక్తుల హర్షధ్వానాల మధ్య రథయాత్ర రవీంద్రనగర్ నుంచి శివాజీనగర్ రామాలయం మీదుగా ఎన్జీ కళాశాల నుంచి తిరిగి మాధవ నిలయం వరకు కొనసాగింది. కార్యక్రమంలో గట్టు అశోక్, క్రిష్ణచంద్రదాస్, రాధామాదవ్, అంజలిదాస్, బాలాజీ నవీన్, అనిల్ రాథోడ్, మల్లికార్జున్ యాదవ్, పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల



కొండమల్లేపల్లిలోని పశువైద్యశాల భవనం



వర్షానికి కురుస్తున్న పశువైద్యశాల భవనం

- వర్షాకాలంలో కరుస్తున్న గదులు
- ఇమ్ము రావడంతో గోడలకు కరెంట్ షాక్
- భయాందోళనలో సిబ్బంది

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో బీసీ కాలనీలో ఉన్న పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షాలు కురవడం వల్ల భవన స్లాబ్ మొత్తం కూడా తడుస్తుండడంతో గోడల వెంట నీళ్ల జారి ఇమ్ము వస్తుంది. దీంతో గోడలపై ఉన్నటువంటి విద్యుత్ వైర్లు తేలి ఉండడం వల్ల తడి గోడలు తాకినప్పుడు విద్యుత్ షాక్ గురికావడం జరుగుతుంది. ఇలా ప్రతి వర్షాకాలంలో ఎప్పుడు ఇలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇక్కడ పని చేసే సిబ్బంది అంటున్నారు. ఈ విషయంపై పశువైద్యాధికారి జి.నాగయ్య పలుమార్లు పై అధికారులకు తెలియజేసినప్పటికీ బడ్జెట్ లేదని ప్రభుత్వం బడ్జెట్ కేటాయించినప్పుడు రిపేరు చేయిస్తామని పై అధికారులు అంటున్నారని వారు తెలిపారు. భారీ వర్షం కురిసినప్పుడు మాత్రంస్లాబ్ కురవడం వల్ల గదుల్లో ఉన్న నీటిని బయటకు ఎత్తిపోయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సిబ్బంది అంటున్నారు. కొండమల్లేపల్లి మండలంగా ఏర్పడిన తర్వాత ఈ మండలంలో ఉన్నటువంటి 26 గ్రామపంచాయతీలకు ఈ పశువైద్యశాలక ప్రధానమైనదని ఇక్కడి మూగజీవాలను చూయించుకోవడానికి పలు గ్రామాల నుంచి ప్రజలు రావడం జరుగుతుంది. కావున ఈ పశువైద్యశాల భవనాన్ని త్వరితగతిన బాగు చేయించాలని సిబ్బంది కోరుతున్నారు.

> **మరమ్మతులు చేయాల్సి ఉంది**
>
> కొండమల్లేపల్లి పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వర్షాకాలం మాత్రం వర్షాలు కురిసినప్పుడు ఈ భవనం మొత్తం కూడా కురుస్తుంది. దీని వల్ల గదులలో నీరు చేరి గోడలకు ఉన్న వైర్లు తేలడంతో షార్ట్ సర్క్యూట్ జరుగుతుంది. ఈ భవన మరమ్మతులకు పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ బడ్జెట్ లేదని తెలపడంతో ఈ భవనంలోనే కాలమెల్లతీయ్యాల్సిన పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్‌లో ఎలాంటి ప్రమాదం జరగకముందే ఈ భవనాన్ని రిపేరు చేయిస్తే బాగుంటుంది.
>
> – జి.నాగయ్య పశువైద్యాధికారి, కొండమల్లేపల్లి

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్

మిర్యాలగూడ టౌన్ : మహిళలు ఉపాధి అవకాశాలను పొంది ఆర్థికంగా ఎదగాలని స్థానిక కౌన్సిలర్ సాధినేని శ్రవంతిశ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీలో 'అమ్మ–నాన్న' చారిటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి రామనందతీర్థ సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో కుటుంబాలు సాగడం చాలా ఇబ్బందిగా ఉందని, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పొందాలన్నారు. ఉపాధి ద్వారా వచ్చే డబ్బులను అవసరాల మేరకు పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకురాలు ఉషలతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నల్లగొండ టౌన్ : సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధి 11వ వార్డులోని కతాల్‌గూడెంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పాలకూరి సంతోష్‌గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో గౌడ జాతి ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. దాతల సహకారంతో రెండు నెలల్లో విగ్రహ ఏర్పాటు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పజ్జూర్ ప్రదీప్, దండంపల్లి సత్తయ్య, దండంపల్లి అనిల్, పజ్జూర్ పరమేష్, సైదులు, బొడిగ జానయ్య, ప్రవీణ్, మధు, నర్సింహ, గోపి, శ్రీను, యాదయ్య, బాలు, దేవేందర్, సన్ని, నగేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.